మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition

రిగ్గింగ్ చేసినా ఓడిన చరిత్ర కూటమి ప్రభుత్వానిది

- **దాన్ని కప్పి పుచ్చుకునేందుకే అనంతపై దిగజారుడు మాటలు**
- **అనంతపురం నగర మేయర్ రమేష్ గౌడ్ ఫైర్**



అనంతపురం: రిగ్గింగ్, బూత్ క్యాప్చరింగ్, దాడులు జరిగినా కూటమి ఓడిపోయిందని, ఆ ఓటమిని కప్పిపుచ్చుకునేందుకే బీజేపీ నేతలు దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని అనంతపురం నగర మేయర్, వైయస్ఆర్సీపీ బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ మండిపడ్డారు.అనంతపురంలోని వైయస్ఆర్సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల అక్రమాలకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. పోలింగ్ సమయంలో దొంగ ఓట్లు, బూత్ క్యాప్చరింగ్, దాడులకు పాల్పడింది కూటమి నేతలేనని రమేష్ గౌడ్ పేర్కొన్నారు. పారదర్శకంగా పోలింగ్ జరిగి ఉంటే వైయస్ఆర్సీపీకి 35 వేలకుపైగా మెజారిటీ వచ్చేదని అన్నారు. కౌంటింగ్ సమయంలోనూ తమ ఓట్లను అన్యాయంగా చెల్లనివిగా చేశారని, దీనికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని తెలిపారు. సీనియర్ నేత అనంత వెంకటరామిరెడ్డిని ఉద్దేశించి బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ చేసిన దిగజారుడు వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు. కోర్టును ఆశ్రయిస్తే కూటమి నేతల దౌర్జన్యాలు, సీసీ ఫుటేజీలు, ఎన్నికల అక్రమాలకు సంబంధించిన ఆధారాలు బయటపడతాయని స్పష్టం చేశారు. అనంతపురం అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన సమయంలో పార్టీ మారాలని సూచించడం సరికాదని రమేష్ గౌడ్ అన్నారు. బీజేపీ మేనిఫెస్టోలో ప్రకటించిన విమానాశ్రయం, అండర్గ్రౌండ్ విద్యుత్ కేబుళ్లు, రైల్వే జంక్షన్, హార్టికల్చర్ హబ్ వంటి హామీలను అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. ప్రజల ఓట్లతో ఎన్నికైన మేయర్గా కార్పొరేటర్లందరినీ కలుపుకొని అనంతపురం నగర అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.

Main Edition
24 Nov 2026 Page No. 8